ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 18-06-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం కోసం చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ క్రొయేషియా లోని జాగ్రెబ్ చేరుకున్నారు.

2. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు ఏకీకృత పెన్షన్ పథకం కింద పదవీ విరమణ , మరణానంతర గ్రాచుటీ ప్రయోజనాల కు అర్హులని కేంద్ర ప్రజా ఫిర్యాదులు , మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

3. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఇప్పటివరకు 190 మంది డిఎన్ఏ శాంపు ళ్లను గుర్తించగలిగామని అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి తెలిపారు.

4. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పరస్పర క్షిపణి, వైమానిక దాడులు ఆరో రోజుకి చేరుకున్నాయి.

**EVE PM CROATIA VISIT**

ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం కోసం చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ క్రొయేషియా లోని జాగ్రెబ్ చేరుకున్నారు. క్రొయేషియన్ ప్రధానమంత్రి ఆండ్రేజ్ ప్లెంకోవిక్ ఫ్రాంజో తుడ్మన్ విమానశ్రయం వద్ద ప్రధానమంత్రికి స్వాగతం పలికారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానమంత్రిని ఘనంగా స్వాగతించారు. ఈ

కార్యక్రమంలో భాగంగా క్రొయేషియన్ బాలలు నరేంద్రమోదీని నమస్కారంతో స్వాగతించగా, క్రొయేషియాకు చెందిన వివిధ ఆధ్యాత్మికవేత్తలు వేద మంత్రాలతో, కథక్ నృత్యాలతో స్వాగతం పలికారు. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేయడానికి , ప్రతినిధి స్థాయి చర్చలు జరిపి వివిధ ముఖ్య విభాగాలలో ఒప్పందాలను కుదుర్చుకోవడానికి సాంస్కృతిక దౌత్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ పర్యటన సహాయపడుతుంది. ఈ పర్యటనలో భారత్ , క్రొయేషియా దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాలు , వ్యవసాయం, విద్య, సంస్కృతికి సంబంధించిన ముఖ్యమైన ఒప్పందాలపై సంతకాలు చేస్తాయి. 2030 వరకు సంస్కృతిక మార్పిడి కార్యక్రమాన్ని విస్తరించే ఒప్పందంపై కూడా సంతకాలు చేసే అవకాశం ఉంది.

NSD

**REV JITENDRA SINGH 11 YEARS**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు ఏకీకృత పెన్షన్ పథకం కింద పదవీ విరమణ , మరణాణంతర గ్రాచుటీ ప్రయోజనాలను పొందటానికి అర్హులని కేంద్ర ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనకి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... గవర్నమెంట్ ఉద్యోగస్తుల డిమాండ్ల అనుసరించి పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించడంలో సమానత్వాన్ని తీసుకొచ్చామని అన్నారు. జాతీయ పింఛన్ పథకం కింద అన్ని విభాగాల ఉద్యోగులకు సామాజిక భద్రతను కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తమ మంత్రిత్వ శాఖ పరిపాలన సౌలభ్యాన్ని దాటి అనేక సంస్కరణలను చేపట్టిందని తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి భర్తీ కానీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఖచ్చితమైన చర్యలు చేపడతామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

**సౌండ్ బైట్ ... డాక్టర్ జితేంద్ర సింగ్**

NSD

**GUJARAT PLANE CRASH DNA**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఇప్పటివరకు 190 మంది డిఎన్ఏ శాంపుల్లను గుర్తించగలిగామని అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి తెలిపారు. వారిలో 157 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించామని అన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ ఒకే ఒక ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ కోలుకున్న అనంతరం నిన్న డిస్చార్జ్ అయ్యారని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 71 మంది క్షతగాత్రులలో ఇప్పటి వరకు ముగ్గురు మరణించారని , వీరితో పాటు నలుగురు వైద్య విద్యార్థులతో సహా 8 మంది స్థానికులు ఈ విమాన ప్రమాదంలో ప్రాణాలను కోల్పోయారని డాక్టర్ రాకేష్ జోషి తెలిపారు

NSD

**SHIVRAJ:**

కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇటీవల నిర్వహించిన విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 1.43 లక్షల గ్రామాలలో 13.4 కోట్ల మంది రైతులు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ, అభివృద్ధి మేళవింపు జరిగింది. న్యూఢిల్లీలో ఈరోజు చౌహాన్ మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన వ్యవసాయ రంగం, సంపన్న రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మో ది ఊహించిన అభివృద్ధి చెందిన భారత్ దార్శనికతకు అనుగుణంగా ఉన్నారని అన్నారు. గిరిజన జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రచారం కింద 60 వేలకు పైగా కార్యక్రమాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. భూమి, ప్రయోగశాలల మధ్య అంతరాన్ని తగ్గించడం ఈ ప్రచారం ప్రాథమిక లక్ష్యంగా ఉందన్నారు.

**S/B – SHIVRAJ**

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా

విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**PREZ- DEFENCE**

ప్రైవేట్ రంగ నైపుణ్యాలను సమన్వయం చేయడం ద్వారా , పబ్లిక్ రంగ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా రక్షణ సామర్ధ్యాన్ని మరింత పెంపొందించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీ రాష్ట్రపతి భవన్లో ఈరోజు కార్పొరేట్ లా సర్వీస్, డిఫెన్స్ ఏరోనాటికల్ క్వాలిటీ అష్యూరెన్స్ సర్వీస్ , సెంట్రల్ లేబర్ సర్వీస్ లకు చెందిన ప్రొబేషన రీ ఆఫీస ర్లను రాష్ట్రపతి కలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులుగా తమ ప్రయాణం మొదలు పెట్టబోతున్న వారందరూ సరైన నిర్ణయాలను తీసుకుంటూ జీవితా లలో మార్పు లు తీసుకువచ్చే చర్యలను చేపట్టాలని ముర్ము కోరారు. వారు చక్కటి పరిపాలనకు, పారదర్శకతకు, జవాబుదారీతనానికి నిదర్శనగా నిలవాలని ద్రౌపది ముర్ము అధికారులను కోరారు.

NSD

**COAL AUCTION**

12వ వాణిజ్య బొగ్గు బ్లాక్ ల వేలం కింద 6 భూగర్భ బ్లాక్ లకు ఈరోజు బొగ్గు మంత్రిత్వ శాఖ బిడ్ లను తెరిచింది. ఆరు భూగర్భ బ్లాక్ లకు బిడ్లను పిలిచిన నేపథ్యంలో మొదటి రోజే రెండు బ్లాకులకు బిడ్ లు వచ్చాయి. ఆన్లైన్, ఆఫ్ లైన్ బిడ్లను బిడ్డర్ల సమక్షంలో తెలుస్తారు. ఇప్పటి వరకు రెండు బొగ్గు బ్లాక్ లకు గాను ఆన్లైన్లోనూ, నేరుగాను 14 బిడ్ లు వచ్చాయి.

**NSD**

**PUDUCHERRY- BHISHM**

పుదుచ్చేరిలోని జవహర్ లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగం విపత్తు సంసిద్ధత కోసం సహకారం , సంక్షేమం, స్నేహాల కలయిక అయిన

భీష్మ క్యూబ్ ను స్థాపించారు. ఆరోగ్య కుటుంబ , సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆరోగ్యమైత్రి ప్రాజెక్టులో భాగంగా భీష్మను స్థాపించారు. సహజ , మానవ నిర్మిత విపత్తుల సమయంలో వేగవంతమైన , అత్యాధునిక వైద్య సహాయాన్ని అందించేందుకు ఈ మొబైల్ యూనిట్ సహాయపడుతుంది. 20 కేజీల కంటే తక్కువ బరువున్న ఈ క్యూబ్ లలో అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన వివిధ పరికరాలు ఉంటాయి. వీటిని డ్రోన్ల సహాయంతో పడవలలో సులభంగా విపత్తు ప్రదేశాలకు తీసుకువెళ్లొచ్చు.

NSD

**REV. ADD. IRAN-ISRAEL**

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న పరస్పర దాడులు ఆరో రోజుకి చేరుకున్నాయి. రెండువైపులా కొనసాగుతున్న క్షిపణి, వైమానిక దాడులు ప్రాంతీయ సంఘర్షణ ఆందోళనలను పెంచుతున్నాయి. ఇరాన్‌లోని ఆయుధ ఉత్పత్తి కేంద్రాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులు టెహ్రాన్‌ను కుదిపివేసాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మరిన్ని క్షిపణులను ప్రయోగించిన అనంతరం ఈ దాడులు జరిగాయి. టెహ్రాన్‌లోని ఆయుధ ఉత్పత్తి ప్రాంతం , బహుళ ఆయుధ తయారీ సౌకర్యాలపై దాడి చేశామని ఇజ్రాయెల్ రక్షణ దళం IDF పేర్కొంది. ఇరాన్‌లోని రెండు ఆయుధ ఉత్పత్తి సౌకర్యాలు దెబ్బతిన్నాయని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ( IAEA) కూడా ధృవీకరించింది. ఇదిలా ఉండగా , ఇరాన్‌పై అమెరికా దాడులకు పాల్పడితే తీవ్రమైన , కోలుకోలేని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను లొంగిపోవాలని వ్యాఖ్యానించిన నేపథ్యంలో, ఇరాన్ దేశం లొంగిపోదని ఖమేనీ అన్నారు.

NSD

**మనోహర్**

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఢిల్లీలోని శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు సమావేశమయ్యారు. రాష్ట్రంలో కేంద్ర

పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్- 2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని కేంద్ర మంత్రి ఖట్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

పీఎస్

**GOOGLE:**

మహిళలను ఆర్థికంగా సాధికారులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు మద్దతివ్వాలని ప్రముఖ IT దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీ  తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని సౌరశక్తి ఉత్పాధన, ప్రజా రవాణ వంటి అనేక పథకాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన గూగుల్ భద్రతా  ఇంజనీరింగ్ కేంద్రం (GSEC) ని ముఖ్యమంత్రి A.  రేవంత్ రెడ్డి ఈ ఉదయం ప్రారంభించి      మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు    . ప్రపంచ కంపెనీలు తమ పెట్టుబడుల కోసం గమ్య స్థానాలను వెతుకుతున్న ఈ తరుణంలో తెలంగాణ మొదటిదని, అంతిమంగా హైదరాబాద్ మొదటి గమ్యమని చెప్పారు.  2047 కల్లా 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఆవిర్భవించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇందుకోసం యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు వివిధ వృద్ధి ప్రేరకాలపై దృష్టి సాధించామని అన్నారు.
**MSL**

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు వార్తలు వినవచ్చు.

**GAURAV: MEENU          EP-II                    18.06.2025**

**EVE PM CROATIA VISIT**